# మహిళలకు సంబంధించిన చట్టాలు - వివరణ

**పని ప్రదేశాలలో ఉద్యోగినులకు సైగలు చేయడం,** ఉరిమి చూడడం, అశ్లీలమైన వస్తువులు చూపెట్టడం, శారీరక సంబంధం పెట్టుకోవాలని బలవంతం చేయడం (ఇంటి పనిచేసే శ్రామిక మహిళ, కూలి నాలి చేసే మహిళ, సేల్స్‌గర్ల్స్, స్వయం సేవిక, శిక్షణ పొందే మహిళ, మొదలైనవారందరూ ఈ చట్టం కిందకి వస్తారు)

**అత్తింటివారు కట్నం** అడగడం, స్త్రీ ధనాన్ని లాక్కోవడం, కొట్టడం, తూలనాడడం, ఇతర రూపాలలో మానసికంగా, శారీరకంగా పీడించడం, ఆత్మహత్య చేసుకునేలా బలవంతపెట్టడం, చంపేయడం



**యాసిడ్ దాడి లేదా కాల్చేగుణం** ఉన్న వాటిని విసరడం, విసరాలని ప్రయత్నించడం, లైసెన్స్ లేకుండా, కస్టమర్ ఎవరో తెలియకుండా అమ్మడం



**ఏ మహిళనైనా మంత్రగత్తె అంటూ,** చేతబడి చేస్తుందంటూ అవమానించడం, ఆమె ఆస్తికి నష్టం కలిగించడం, మలం, పేడలను తినిపించడం, అర్ధ నగ్నంగా, పూర్తి నగ్నంగా, ముఖంపై మసిపూసి ఊరేగించడం, మంత్రతంత్రాలను ఉపయోగించడం, మంత్రగత్తెగా ముద్రవేసి బలవంతంగా చికిత్స చేయించడం

**ఏ మహిళనైనా బలవంతంగా లేదా ఆమె ఇష్టానికి వ్యతిరేకంగా వెంబడించడం, మాటిమాటికీ ఫోన్లు చేయడం,** ఇంటర్‌నెట్ ద్వారా ఇబ్బంది పెట్టడం, ఆమె ఫోటో తీయడం, అందరికీ పంపించడం, సైగలు చేయడం, బూతులు మాట్లాడడం, ఈలలు వేయడం, ఉరిమి చూడడం, బలవంతంగా మాట్లాడించడం, దొంగతనంగా చూడడం, చూడడానికి ప్రయత్నించడం, ఆమెను ముట్టుకోవడం, ఆమె బట్టలను లాగేయడం, లాగేయడానికి ప్రయత్నించడం, బలాత్కారం చేయడం, బలాత్కారం చేసే ప్రయత్నం చేయడం





**18 సం॥కన్నా తక్కువ వయసు** గల అమ్మాయిని పెళ్ళి చేసుకోవడం, పెళ్ళి చేయించడం, పెళ్ళిలో భాగం పంచుకోవడం, ఇటువంటి పెళ్ళిళ్ళను ప్రోత్సహించడం

**ఇంట్లో కూతురు,** చెల్లెలు, భార్య, తల్లి, ప్రేయసిని శారీరకంగా, మానసికంగా, లైంగికంగా, ఆర్థికంగా బాధలకు గురిచేయడం. ఉదా– దెప్పి పొడవడం, అన్నం పెట్టకపోవడం, ఇంట్లో బంధించి ఉంచడం పిల్లల్నించి దూరం చేయడం, ఖర్చులకి ఇవ్వకపోవడం, ఆమె సంపాదన/ఆస్తిపాస్తులను లాగేసుకోవడం, తిట్టడం, కొట్టడం, బలవంతంగా శారీరక సంబంధాన్ని పెట్టుకోవడం

**ఇవన్నీ శిక్షార్హమైన నేరాలు. ఇలా చేసే వ్యక్తికి శిక్ష లేక జరిమానా విధిస్తారు. ఒక్కొక్కసారి రెండూ విధిస్తారు.**

**పని ప్రదేశాలలో నేరాలు చేస్తే నేరస్థుడి పదోన్నతిని ఆపివేయడం, జీతంలో కోత, ఉద్యోగం నుండి తొలగించడం, మొదలైనవి చేయవచ్చు.**

**బాధితురాలికి సలహా–సహకారాలు, పునరావాసం, ఉండడానికి చోటు, పిల్లల సంరక్షణ, భరణం, పోషణ వంటి నష్టపరిహారం ఇప్పించవచ్చు.**

पार्टनर फॉर लॉ इन डवलपमेंट ( पी एल डी )
एफ -18 पहला तल्ला, जंगपुरा एक्सटेंशन
नई दिल्ली - 110014
PLD
www.pldindia.org
www.cedawsouthasia.org

BHUMIKA WOMEN'S COLLECTIVE
Website: www.bhumikawomenscollective.com